RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 బుధవారం24 జూలై 2024

Digital Edition

## మంచి మనసున్న పోలీసులు...

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

..మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామం లో నివాసం ఉంటున్న సూరబోయిన రాములమ్మ (వయస్సు 80) ఎవరు పట్టించుకోని పరిస్థితి లో ఉందని తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ తనకు ఒక నెలకు సరిపోయే విధంగా బియ్యం,రేషన్ అందించడం జరిగింది.అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామన్నారు.ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తాం అని సీఐ ఉపేందర్ హామీ ఇచ్చారు.

ప్రజలపై చూపిస్తున్న ప్రేమభిమానాలా పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.



# నేడు జగన్ ధర్నా

### ఢిల్లీకి చేరుకున్న వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

ఆంధ్రప్రదేశ్లో అరాచక పాలనకు వ్యతిరేకంగా..ఇక్కడి హింసాత్మక రాజకీయాలు దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దేశ రాజధాని వేదికగా బుధవారం ధర్నా చేపడుతోంది. ఇప్పటికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి, ఆ పార్టీ నేతలు ఢిల్లీకి చేరుకున్నారు.ఇప్పటికే రాష్ట్రంలో గత నెలన్నర రోజులుగా.. 36 హత్యలు జరిగాయి. 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 1050 దాడులు-దౌర్జన్యాలు చోటు చేసుకున్నాయి. 300 హత్యాయత్న ఘటనలు నమోదయ్యాయి, 560 ప్రయివేటు ఆస్తులు ధ్వంసం, 490 ప్రభుత్వ ఆస్థుల ధ్వంసం అయ్యాయి. 2,700 కుటుంబాలు ప్రాణభయంతో ఊళ్లు వదిలి పారిపోయే పరిస్థితులు తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం. దీనికి నిరసనగానే వైఎస్సార్సీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు ఈ ధర్నాలో పాల్గొనబోతున్నారు.

## ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష

మన సాక్షి గొంతుక డెస్క్:

హైదరాబాద్: కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని రాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్పై ఆయన స్పందిస్తూ.. బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. "మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్ఆర్ఆర్కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారుబడ్జెట్లో బీహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు- రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు? తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు" అని సీఎం రేవంత్ అన్నారు.



## నరేంద్రమోదీ, నిర్మలా సీతారామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు

మన సాక్షి గొంతుక డెస్క్

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఏపీ ప్రజల తరపున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్లో పోస్టు పెట్టారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఏపీ పునర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్ను సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు.



# కుర్చీని కాపాడుకునే బడ్జెట్

మన సాక్షి గొంతుక డెస్క్బడ్జెట్లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారన్న లోక్సభ ప్రతిపక్ష నేతమిత్రులను ఆనందింపజేసేందుకు సామాన్యులకు ఏమీ ప్రకటించలేదని ఆరోపణ?కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ-పేస్ట్ చేశారని మండిపాటు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ (మంగళవారం) లోక్సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25పై లోక్సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పెదవి విరిచారు. కేంద్ర బడ్జెట్ను 'కుర్చీని కాపాడుకునే బడ్జెట్'గా అభివర్ణించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను 'కాపీ అండ్ పేస్ట్' చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం కేంద్ర బడ్జెట్ను విమర్శిస్తూ, దీనిని కుర్సీ బచావో బడ్జెట్ అని అభివర్ణించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం 2024-25 బడ్జెట్ను తన 7వ వరుస ప్రజెంటేషన్గా ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది మొదటి బడ్జెట్. 2024 ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో మరియు మునుపటి బడ్జెట్ల యొక్క "కాపీ అండ్ పేస్ట్" పని బడ్జెట్ అని కాంగ్రెస్ మాజీ చీఫ్ పేర్కొన్నారు.బడ్జెట్లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారని, ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కన పెట్టి మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశామని రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. బడ్జెట్ ద్వారా మిత్రులను ఆనందింపజేశారని, ఏఏలకు (అంబానీ, అంబానీ అనే అర్థంతో) ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్యులకు ఎలాంటి ఉపశమనం కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, మునుపటి బడ్జెట్లలను 'కాపీ అండ్ పేస్ట్' విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. నిరుద్యోగం ఉందని అంగీకరించారు: కాంగ్రెస్మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఎక్స్ వేదికగా బడ్జెట్ 2024-25పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రభుత్వం బడ్జెట్ ఆకట్టుకోవడంపై మాత్రమే దృష్టిసారించిందని, చర్యలపై ఫోకస్ చేయలేదని పేర్కొంది. కాపీ-పేస్ట్ ప్రభుత్వం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. నిరుద్యోగం జాతీయ సంక్షోభం అనే విషయాన్ని ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం నిశ్శబ్దంగా అంగీకరించినట్టు అయిందని వ్యాఖ్యానించింది.



## ఇథియోపియాలో ఘోర ప్రమాదం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

ఇథియోపియాలో ఘోర ప్రమాదం జరిగింది. దేశంలోని మారుమూల ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో ప్రస్తుతం అందిన సమాచారం మేరకు 146 మంది మరణించారు. ఈ మేరకు స్థానిక అధికారి ఒకరు ఇచ్చిన సమాచారం మేరకు.. దక్షిణ ఇథియోపియా లోని కెంచో షాచా గోజి జిల్లాలో జరిగిన బురద కారణంగా మృతి చెందిన వారిలో చిన్నారులు, గర్భిణులు కూడా ఉన్నారని స్థానిక అధికారి దగ్మావి అయేలే తెలిపారు. ఒక రోజు ముందు కొన్ని కొండచరియలు విరిగిపడటంతో రెస్క్యూ సిబ్బంది బాధితుల కోసం వెతకగా., సోమవారం ఉదయం సంభవించిన కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది ప్రజలు సమాధి అయ్యారని., శిథిలాల నుంచి ఐదుగురిని సజీవంగా బయటకు తీశామని అయెలే తెలిపారు.

# పోడు సాగు భూములకు పట్టాలి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల రేంజర్ ఉపేందర్ గారికి వినతిపత్రం

చర్ల, జులై 23, మన సాక్షి గొంతుక:



పోడు సాగు భూములకు పట్టాలి ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల ఫారెస్ట్ రేంజర్ ఉపేందర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలి ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం కలిసి భూములు దున్నుకొని ఇవ్వకుండా పంటలు వేసుకునియ్యకుండా వేసిన పంటలను నాశనం చేస్తూ కాలం పబ్బం గడిపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పీసా 1/70 యాక్టివ్ అటవీ హక్కుల చట్టం ప్రకారం ఏజెన్సీలో ఆదివాసీలకు హక్కులుఅని చెప్పి ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలి ఇవ్వకుండా ఆపుతున్నారని వారన్నారు బడా పెట్టుబడిదారులకి కార్పొరేట్ శక్తులకి అటవీ హక్కుల నిబంధనలు ఉల్లంఘిస్తూ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ అధికారులు వాళ్లకెట్ల పర్మిషన్లు ఇస్తున్నారో పరిశ్రమలకు బిల్డింగ్ లకి నిర్మాణాలకు ఎలా పరిమిషన్లు ఇస్తున్నారో చర్ల మండల ప్రజలకు చెప్పాలని వారన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడు, గూడు గుడ్డ లేకుండా అర్ధాకలితో అలమటిస్తున్న ఆదివాసులకు ఎకరం భూమి కొట్టుకొని సాగు చేసుకుంటే వీళ్లకు చట్టాలు నిబంధనలు గుర్తుకు రావడం లేదా అని ఆయన అన్నారు తక్షణమే ఏజెన్సీ ఆదివాసులకు వారి హక్కుల ప్రకారం సాగు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు?

ఈ కార్యక్రమంలో %జూ శీ ష% మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క మంగక్క రాజు తులసి రాసి రమేష్ బయమ్మ రాజమ్మ భవాని సెంకర్ పోడుభూముల సాగుదారులు తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రెడ్డి.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,నీ వారి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకొని పలు రకాల అంశాలపై చర్చించారు,తరువాత వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల గూర్చి అడిగి తెలుసుకొని అభినందనలు తెలియజేశారు,భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలని కొనసాగించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అరూరి శ్రీశైలం, ఉప్పలాంఛి హేమంత్ కుమార్,విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి

**బోలగాని జయరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు**




జులై 23 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలోని కళు ్ర గీత కార్మిక భవనంలో ఆత్మకూరు మండల గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో జయరాములు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 50 లక్షల గౌడ గీత కార్మిక కుటుంబాల అభివృద్ధికి సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు,తెలంగాణ రాష్ట్రంలో చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్నారని వారి అభివృద్ధి కోసం.సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వాలు కల్లుగీత గౌడ కుటుంబాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మాటల వరకే వారి ప్రకటనలను పరిమితమైతున్నాయని నిర్దిష్టంగా ప్రణాళిక బద్ధంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేస్త లేవని విమర్శించారు,ప్రభుత్వాలను మార్చిన చరిత్ర గౌడ కల్లుగీత కార్మికులకు ఉన్నదని గత ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందున గీత కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వచ్చిందని ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే వాటిని అమలు చేయాలని.ప్రతి గీతా కార్మికుడికి మోటార్ బైక్ లు ఇవ్వాలని,ప్రతి సొసైటీ కి 5 ఎకరాల భూమి ఇవ్వాలని,కల్లుగీత వృత్తి లో ప్రమాదాల గురవుతున్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షలు రూపాయలకు పెంచాలని. నందనంలో నీర ఉత్పత్తి కేంద్రానికి నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి ప్రారంభించాలని.గౌడ గీత కార్మికుల కుటుంబాల యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రతి వ్యక్తికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని గీతా వృత్తి లో హైబ్రిడ్ తాటి ఈత చెట్లను ప్రభుత్వం అన్ని గ్రామాలలో సొసైటీలకు కేటాయించి నాటేలా చర్యలు తీసుకోవాలని.జిల్లాలో ఉన్న పెండింగ్ ఎక్స్గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని,గీత కార్మికులందరికీ సేఫ్టీమోకులు అందించాలని కోరారు,ఇట్టి సమావేశంలో స్థానిక మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్ ని కల్లు గీత కార్మిక సంఘం ఆత్మకూరు మండల కమిటీ పక్షాన సత్కారం సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం,మండల ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య,మండల కోశాధికారి పంజాల నరసయ్య,మండల నాయకులు నాతి రాజు,పంజాల సత్తయ్య,కూరెళ్ళ సుభాష్,కోల రాములు,ముద్దసాని,శంకరయ్య ముద్దసాని అంజయ్య,దంతూరి యాదగిరి,దంతూరి ఎల్లయ్య,పంజాల,స్వామి,బస్వం వీరస్వామి,దంతూరి యాదగిరి,దంతూరి ఎల్లయ్య,లగ్గాని లక్ష్మీనారాయణ,చెరుకు మల్లేశం,మోగులగాని అంజయ్య.సుధాగాని మల్లేశం,బత్తిని నరేష్,నూనె ముంతల బిక్షపతి,కైరం నరసింహ,రాగటీ స్వామి,రంగ స్వామి.బుడిగ వెంకన్న.పలుసం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ భువనగిరి పార్లమెంట్ సభ్యులు, చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఎంపీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు, ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, కొడువటూరు సిద్దేశ్వర స్వామి దేవాలయం, డైరెక్టర్ ఆరేళ్ల భాస్కర్, కాంగ్రెస్ మండల నాయకులు జంగిలి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జులై 23 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ ఎం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోభువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.**



# కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్ మాత్రమే,ప్రజా బడ్జెట్ కాదు

**ఉద్యోగులను,ఉపాధ్యాయులను నిరాశపర్చిన బడ్జెట్**

**టి.ఎస్.యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉద్యోగులను,ఉపాధ్యాయులను తీవ్రంగా నిరాశపర్చిందని టి.ఎస్.యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు అన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తూన్న ఒపిఎస్ మాట లేదు,నేషనల్ పెక్షన్ స్కీమ్ ను యదావిధిగా కొనసాగిస్తామని చెప్పడం, ఆదాయ పన్ను స్లాబ్ లో పెద్దగా మార్పులు చేయకపోవడం నిరాశ పర్చిందని,ఈ రెండు అంశాలపై కేంద్ర వైఖరి అందరిని నిరాశకు గురిచేసిందన్నారు.విద్యా రంగానికి,శిక్షణా ఉపాధి రంగానికి కలిపి లక్షా నలభై ఎనిమిది వేల కోట్లు కేటాయింపు మొత్తంగాచూస్తే విద్యారంగానికి 3శాతం కేటాయింపే.ఇది ఏ మాత్రంచాలదు.బడ్జెట్ ప్రసంగంలో ప్రాథమిక విద్య నుండియూనివర్సిటీ విద్యవరకు ఒక్క మాటకూడా లేక పోవడం విద్యారంగం పట్ల కేంద్ర వైఖరికి నిదర్శమని విమర్శించారు.ప్రైవేట్ వైపు దారి మళ్ళడానికి కేంద్రం చర్యలు ఊతమిచ్చేలా ఉన్నాయన్నారు.అలాగే మొత్తం బడ్జెట్ లో కూడా తెలంగాణ రాష్ట్రనికి మొండిచేయి చూపారు.రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాజీపేట కొచ్ ప్యాక్టరీ,ఏ నీటి పారుదల ప్రాజెక్ట్ కు కూడానిధులు కేటాయించకపోవడం స్పష్టంగా కన్పింస్తుందని,కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్ మాత్రమే,ప్రజా బడ్జెట్ కానే కాదన్నారు.

# గిరిజనజాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యం

## సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తేదీన జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా సేవాలాల్ సేన సైనికులకు,అనుబంధ సంఘ నాయకులకు,మేధావులకు పిలుపు ఇవ్వడం జరిగింది.బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు మరియు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జి.ఓ నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలన్నారు.అలాగే నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని,తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని,పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని,మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక ఎస్టి కమిషన్ మరియు ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రాజు నాయక్,నర్మెట మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్,సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్,జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బానోత్ అశోక్,సోషల్ మీడియా ఇన్చార్జ్ అశోక్ నాయక్,నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు సుమన్ నాయక్,దేవరుప్పుల మండల అధ్యక్షుడు భీకు నాయక్జిల్లా నాయకులు విజయ్ నాయక్,నర్మెట్ట మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీర కుటుంబాలకు పెన్షన్,ఉద్యమకారులకు

# ఇంటి స్థలాన్ని కేటాయించాలి



**మనసాక్షిగొంతుక ప్రతినిధి/జనగామ:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ తెలంగాణ ఉద్యమ జనగామ జేఏసీ నాయకుడు వంగ భీమ్ రాజ్,మంతెన మణికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమ అమరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అమరుల కుటుంబాలకు వారి తల్లితండ్రులకు భార్యలకు గౌరవ పెన్షన్ను 25 వేల రూపాయలను అందించాలని అమరుల కుటుంబాల పిల్లలకు అర్హత ఉన్నవారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంలో గవర్నమెంట్ జాబ్ ఇప్పించాలని,చదువుకునే పిల్లలకు ఉచిత విద్యను అందించేలా చూడాలని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని మంజూరు చేసేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యంగా శాంతియుతంగా తెలంగాణ ఆవశ్యకతను తెలంగాణలో నిరుద్యోగులకు,నిధులు,నియామకాలు కోసం విలువైన సమయాన్ని డబ్బును కోల్పోయామని మా కుటుంబాలు ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఉద్యమ అమరుల కుటుంబాలకు పెన్షన్లు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

## బిజెపి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో

# తెలంగాణకు మొండి చెయ్యి

### బిజెపి పక్షపాత వైఖరిని ఖండించండి

### ఎం.ఎల్.పి.ఐ రెడ్ ఫ్లాగ్ జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

దేశ పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపించారని ఎం.ఎల్.పి.ఐ రెడ్ ఫ్లాగ్ జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ ఆరోపించారు.విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ,బయ్యారం ఉక్కు పరిశ్రమ,అధిక నిధులు రాబట్టడంలో విపలమై నందుకు వెంటనే కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి,బండి సంజయ్‌లతోపాటు బిజెపి పార్లమెంటు సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని ఎం ఎల్ పి ఐ రెడ్ ఫ్లాగ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.దేశములో అన్ని ప్రాంతాలను రాష్ట్రాలను సమానంగా,సమపాళ్లలో చూడవలసిన దేశ ప్రధాని ఆర్థిక మంత్రులు ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి పదవి కాపాడుకోవడానికి, వారు కోరిన కోరికలు అన్నింటిని బడ్జెట్లో పెద్ద సంఖ్యలో నిధులు కేటాయించడాన్ని,విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని,బిజెపి రాష్ట్ర నాయకుల తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామిక వాధులు అర్థం చేసుకొని ఖండించాలని,నిరసన తెలిపాలని అన్నారు.

# ఎజెండాలోని 30 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లాలోని మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో పురపాలక సంఘ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శానిటేషన్,వీధి దీపాలు,వీధి కుక్కల బెడద,వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనాలు,తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు.అదే విధంగా మొత్తం (22 అంశాలు ం 8 టేబుల్ ఎజెండా, మొత్తం = 30) ఎజెండా అంశాలను ప్రవేశపెట్టగా, 30 అంశాలను కౌన్సిల్ ఆమోదించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఏఈ మహిపాల్ యాదవ్,వైస్ ఛైర్మన్ మేకల రాంప్రసాద్,కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ విస్తరణలోనూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## లయన్స్ గవర్నర్ వెంకట్ రెడ్డి




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (జూలై 23):**

సమాజంలోని అవసరార్థులను అవసర సమయములో ఆదుకునే లయన్స్ సేవా సంస్థ విస్తరనలో నాణ్యత పాటించాలని,సేవా తత్పరత గల స్థితిమంతులైన పౌరులు ఈ సంస్థలో చేరాలని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి కోరారు.సోమవారం రాత్రి లయన్స్ భవన్ లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ 34 వ కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వసుధైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని అంటూ సేవాభిలాషులందరు ఈ సంస్థలో చేరాలని కోరారు.ఇన్స్టాలేషన్ అధికారిగా పాల్గొన్న ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ డా.కే.చంద్రశేఖర నూతన కార్యవర్గం సారథి డా.పి.నాగేశ్వర రావు వారి టీం సభ్యులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆయన కార్యవర్గ సభ్యులు ప్రత్యేకించి కార్య నిర్వాహకులైన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి ల భాధ్యతలను క్షుణ్ణంగా వివరించారు.ప్రమాణ స్వీకారం చేసిన డా.నాగేశ్వర రావు మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు మధుమేహం లాంటి వ్యాధులను అరికట్టడం విషయం లో ఈ సంవత్సరం ప్రత్యేక ప్రణాళికతో పనిచేయగలమని తెలిపారు.నూతన కార్యవర్గం అధ్యక్షుడు డా.పి.నాగేశ్వర్ రావు,కార్యదర్శి శ్యాంసుందర్ మాషెట్టి,కోశాధికారి పుల్గం సురేశ్ కుమార్ వారి టీం సభ్యులను అభినందిస్తూ సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి.లవకుమార్ రెడ్డి,కన్న పరశురాములు,జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యద్ హబీబ్,జిల్లా జిఎంటి కోఆర్డినేటర్ పెద్ది వేంకట్ నారాయణ గౌడ్,జి.ఎస్.టి కోఆర్డినేటర్ ఆర్.రమణారెడ్డి రీజియన్ ఛైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి,కో రీజియన్ ఛైర్మన్ లు ఎం. యాది రెడ్డి,సీహెచ్ రవీందర్ రెడ్డి,జోన్ ఛైర్మన్ శ్రీభాష్యం రఘు, అదనపు జిల్లా క్యాబినెట్ కార్యదర్శులు పబ్బ చంద్రశేఖర్,శ్రీరాం శ్రీనివాస్, కుర్రెముల యాదగిరి,కృష్ణాజీవన్ బజాజ్,జిల్లా నాయకులు డా.వద్దిరాజ్ శ్రీకాంత్,చంద్రగిరి ప్రసాద్,కే.రాంగోపాల్ రెడ్డి,డా.శ్రీనివాస్,ఎం.బాలనర్సయ్య, కె.రాజశేఖర రెడ్డి,చిర్ర ఉపేందర్ రెడ్డి, ఎన్.రవీందర్,ఏ.ప్రభాకర రావు,టి.వెంకటమల్లారెడ్డి,జి.ప్రమోద్ కుమార్,కె.సుభాష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




# నిర్దేశించిన మెనూ ప్రకారం

# చిన్నారులకు ఆహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న బాల సదనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బాల సదనంలోని అన్ని గదులను పరిశీలించి,పిల్లలకు అందిస్తున్న ఆహారం,అలాగే వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.సీసీ కెమెరాలను పర్యవేక్షించి,విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.నైట్ వాచ్ మెన్ తప్పనిసరిగా సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలో ఉండాలన్నారు.నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం అందించాలని సదనం సూపరిండెంట్ ను ఆదేశించారు.మెడికల్ ఆఫీసర్ నెంబర్,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, ఇతర ఎమర్జెన్సీ నెంబర్లు అన్నీ కూడాను డిస్ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,బాలసదనం బిల్డింగ్ పెండింగ్ మరమ్మతులన్నీ పూర్తి చేయించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్,ఎఫ్ఆర్వో రాజు,బాలసదనం సూపరిండెంట్ వేరోనిక,సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య చరిత్రతో సినిమా



-జిల్లా చైర్మన్ బాల్దే మల్లేశం

అన్ని కుల సంఘాల కలయికతో సినిమా నిర్మాణం

కర్రె శ్రీనివాస్ కౌన్సిలర్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా దొడ్డి కొమురయ్య సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు.మంగళవారం కురుమవాడలోని కురుమ సంఘం భవనం లో సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా చైర్మన్ బాల్దె మల్లేశం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.ప్రతి జిల్లా నుండి 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చరిత్రను సమాజానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటి జిల్లా చైర్మన్ బాల్దే మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని,అన్ని కులాల సహజత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కర్రె శ్రీనివాస్ కౌన్సిలర్ మాట్లాడుతూ అన్ని కులాలు,మతాలను ఏకతాటిపైకి తెచ్చి దొడ్డి కొమరయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర అన్నారు.ఈ సందర్భంగా సినిమా నిర్మాణానికి గాను సహ నిర్మాతలుగా రాపోతుల యాదగిరి( గిరి),నల్ల యాదగిరి, దిగోజు సాంబయ్య చారి,శాలివాహన కుమ్మరి సంఘం,ఐల రాములు చేరారు.అనంతరం జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కో చైర్మన్ గా దిగోజు నరసింహ చారి,జిల్లా కన్వీనర్ గా రాపోతుల యాదగిరి ( గిరి),జిల్లా కో కన్వీనర్ గా నిడికొండ రాములు,కమిటీ సభ్యులుగా మైలారం వెంకటేశం ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జనగామ జిల్లా కార్యదర్శి జాయ మల్లేష్,రామగిరి సోమేశ్, జూకంటి శ్రీశైలం,కేమిడి ఉపేందర్,కడకంచి మధుసూదన్, ఎంగ్రి వైకుంఠం,కౌడి శీను,దయ్యాల శ్రీను, మంగ బాలరాజు,మంగ రామకృష్ణ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.అనంతరం దొడ్డి కొమురయ్య సినిమాలో నటించేందుకు గాను నటీ నటులను ఎంపిక చేశారు.

# నిత్యవసర సరుకులు అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు నల్ల బుచ్చమ్మకు సామాజికవేత్త పోతుల రాములు మానవత దృక్పథంతో నిత్యవసర సరుకులుగా 25 కిలోల బియ్యం పప్పు నూనె నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచన్నపేట గ్రామంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా ఒక ఫోన్ చేస్తే ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో ముందుంటున్న సామాజికవేత్త పోతుల రాములకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న రోజుల్లో వారి సేవలు ఇలాగే కొనసాగాలని ,ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోతుల రాములు, మేకల ఉపేందర్రెడ్డి, శ్రీపతి అనిల్, కొమ్మ సత్యనారాయణ, మామిడి ఐలయ్య పాల్గొన్నారు.



# ఎంపీ జన్మదిన వేడుకలు




పాల్గొన్న నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్, నల్ల నాగుల వెంకట్ చారి,

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, నాయకురాలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జై చామల కిరణ్ కుమార్ రెడ్డి, జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ జన్మదిన సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నల్ల నాగుల వెంకట్ చారి, నిడిగొండ శ్రీనివాస్, జిల్లా సందీప్ ,మాసపెట రవీందర్ రెడ్డి ,ఎండి మసూద్, బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి, జంగిటి నరేష్, దిడిగా రమేష్ , ఎద్దు హరీష్ , దేవరకొండ రమేష్, అల్వాల రమేష్, వేముల వెంకట్ గౌడ్, జ్యోతి భాస్కర్ ,గుర్రపు బాలరాజు, నీల రమేష్ ,మోహన్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్ ,ఉపేందర్ రెడ్డి, జంగిలి స్వామి ,మట్టి బాలరాజు ,మేకల రమేష్, చింతల కర్ణాకర్, కంటెం కరుణాకర్, అఖిల్ ,అభి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వేణు వందన తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నీ ఆదుకుంటాం

## మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మన సాక్షి గొంతుక/న్యూస్ పాపాన్న పెట్**

మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామానికి చెందిన జకీరా బేగం కు 2,00,000 రూపాయల ఎల్.ఓ.సి.లను ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అందజేశారుఎమ్మెల్యే గరీ తో పాటు పాపన్న పెట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం పెట్ నరేందర్ గౌడ్ మూసెట్టి కిష్టయ్య కుర్తి వాడ సత్య గౌడ్ ఉన్నారు

## సొంత నిధులతో బోరు వేయించిన సిద్దు రెడ్డి

సిద్దు రెడ్డిని శాలువతో సత్కరించిన ఆరో వార్డు కౌన్సిలర్ వై కుమార్

మన సాక్షి గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో తాగునీటి ఎద్దడి నివారించేందుకు మానవత దృక్పథంతో సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది. మంచినీటి సమస్యను తీర్చడానికి కృషి చేసిన సిద్దు రెడ్డి ను 6వ వార్డు కౌన్సిలర్ వై కుమార్ పలువురు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి పూలమాలలతో సత్కరించారు.

# ఐపీఎస్ సబర్వాల్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి.

ఎన్ పి ఆర్ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి.

షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-



వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై శరత్ కుమార్ కు ఐపీఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్అధికారి శ్రీ మతి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విదంగా జులై 21నాడు ట్విట్టర్ లో అంధుడిని కారు డ్రైవరుగా నియమిస్తామా? వైకల్యం ఉన్న వైద్యుడితో శస్త్రచికిత్స చేయించుకుంటామా?” అని పోస్ట్ పెట్టినారు. దీంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆమె పెట్టిన పోస్ట్ ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం మరియు 2016 %ఞాఔణ% చట్టంలో పేర్కొన్న సమానత్వం మరియు వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైంది.వికలాంగులను కించపరిచే ఉద్దేశంతో బహిరంగంగా ఉద్దేశపూర్వకంగా అవమానించారు. వికలాంగులను అగౌరవపరిచెందుకు ప్రయత్నం చేశారు.2016 %ఞాఔణ% చట్టం సెక్షన్ 34 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ప్రత్యేకంగా వైకాల్యాన్ని బట్టి రిజర్వ్ పోస్టులు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టంగా ఉంది.

2016 %ఞాఔణ% చట్టం సెక్షన్ 92(%ూా),(దీ),(జు%) కేసు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

### నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మన సాక్షి గొంతుక న్యూస్**

**మెదక్ ప్రతినిధి**



మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామానికి చెందిన జకీరా బేగం కు 2,00,000 రూపాయలు, పాపన్నపేట మండలం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన దూదేకుల తాహీమా కు 2,50,000 రూపాయలు, రామాయంపేట మండలం శివ్వాయిపల్లి గ్రామంలోని పి. పర్శరాములు కు 2,50,000 రూపాయలు, హవేళిఘణపురం మండలం బొగుడ భూపతిపూర్ గ్రామానికి చెందిన జి. నాగమ్మ కు 2,00,000 రూపాయల ఎల్.ఓ.సి.లను ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అందజేశారు.

# దివ్యాంగులకు అండగా ఉందాం!!

## శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి

### మన సాక్షి గొంతుక /షాద్ నగర్

కేశంపేట మండలంలోని అర్హులైన దివ్యాంగులందరికీ సుమారుగా 400 బస్సు పాసులు ఉచితంగా అందజేసిన శ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ కేశంపేట్ మండల ఇంచార్జ్ సూరమోని యాదయ్య, విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, విహెచ్పిఎస్ మండల మహిళా ఇంచార్జ్ మమత, హైదరాబాద్ టిఎస్ఆర్టిసి వన్ డిపో పి.హెచ్.సి బస్సు పాస్ ఇంచార్జ్ శ్రీరామ్, మాజీ సర్పంచ్ శివయ్య, నర్సింలు, యాదయ్య, బాబయ్య, సత్యం, లక్ష్మయ్య, టైలర్ యాదయ్య, శంకర్, రామచంద్రయ్య, రామచంద్ర, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో పటిష్ట ప్రణాళిక నడుమ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి

రుణమాఫీ సమస్యలను నివృత్తి చేసుకోవడానికి ప్రతి మండల కేంద్రంలో బ్యాంకుల వద్ద వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు పగడ్బందీగా చర్యలు

**బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ వద్ద రుణమాఫీ పై రైతుల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**

**రుణమాఫీ అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



### మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి

పటిష్ట ప్రణాళిక నడుమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు అమలవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుమంగళవారం జిల్లా కలెక్టర్ సంబంధిత లీడ్ బ్యాంక్ మేనేజర్ తో కలిసి హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ వద్ద రుణమాఫీ పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ లో 391 అకౌంట్లు కలవని ఇప్పటివరకు 367 మంది రైతులకు రుణమాఫీ అమలైందని తెలిపారురైతు రుణ మాఫీ పై క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని తద్వారా చర్యలు చేపడుతున్నామని చెప్పారుసంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.రైతుల రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు జరగాలన్నారు బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ జరుగుతుందన్నారు.రైతులు రుణమాఫీ జరగలేదనిఎవరు ఆ ధైర్య పడవద్దని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని చెప్పారురైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని బ్యాంకు మేనేజర్స్ వ్యవసాయ అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ సంబంధిత వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు

## తెలంగాణకు బడ్జెట్ లో తీవ్ర అన్యాయం ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సమితి

తెలంగాణ ప్రజలు కార్మికులు బిజెపికి ఓట్లు వేసి ఎనిమిది మందిని పార్లమెంటుకు పంపిస్తే కేంద్రం బడ్జెట్ లో మనకు నిధులు కేటాయించలేదు

ప్రభుత్వ రంగాల ప్రస్తావన లేకుండా నిరుద్యోగం పేదరికాన్ని పెంచేందుకు ప్రైవేట్ వ్యాపార రంగాల అభివద్ధి బడ్జెట్గా రూపొందించారు.

ప్రజలు వినియోగ దారులకు ధరలు, పన్నులు తగ్గించకుండా వ్యాపార ఉత్పత్తి దారులకు తగ్గించారు

రైతులకు మద్దతు ధరలు ఇవ్వలేక గాలికి వదిలేశారు

లి30కోట్ల అసంఘటిత రంగ కార్మికులను పట్టించుకోలేదు
80 కోట్ల సామన్య ప్రజలకు బాధలు పట్టించుకోకుండా ధరలు తగ్గించలేదులి

సామాన్యులకు మొండి చేయి చూపిన కేంద్ర బిజెపి ప్రభుత్వం

పానుగంటి పర్వతాలు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

కేంద్ర బీజేపీ ప్రభుత్వం నేడు పార్లమెంట్ టు లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి చిన్న చూపు మొండి చేయి చూపిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు.. తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓట్లేసినా కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు ఇవ్వకపోవడం వివక్షతో పాటు చిన్న చూపు చూసిందన్నారు. మాచర్ల గద్వాల రైల్వే నిర్మాణం,నవోదయ విద్యాసంస్థలు ఏర్పాటు వంటి వాటికి నిధులు ఇవ్వలేదని తెలంగాణ విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ ,గిరిజన యూనివర్సిటీకి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అలాగే ఇతర తెలంగాణకు ప్రత్యేక నిధులు ఏవి అని ప్రశ్నించారు.. ఎన్నికల ముందు ప్రధానమంత్రి పలు ఎన్నికల సభల్లో బిజెపి మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణకు అన్ని విధాలుగా బడ్జెట్ లో ఆదుకుంటామని గొప్పలు చెప్పి ఓట్లు దండుకొని నేడు అధికారంలోకి వచ్చి తెలంగాణకు మొండి చేయి చూపెట్టడం బాధాకరమని అన్నారు.. అన్ని రంగాల్లో బడ్జెట్ తెలంగాణకు మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే మాట్లాడని బిజెపి తెలంగాణ ఎంపీలు వీరికి పదవులు ఎందుకు ఇంత అన్యాయం జరుగుతుంటే రాజీనామా చేసి ఢిల్లీలో కొట్లాడాలని అన్నారు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణకు నిరాశపరిచిందని, తెలంగాణ అంటే శత్రువుగా మోడీ బీజేపీ ప్రభుత్వం రాజకీయ కారణాలను చూడటం దుర్మార్గం అన్నారు.దేశంలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలిం చడానికి ఎలాంటి ప్రతిపాదన ఈ బడ్జెట్లో లేదు, ప్రభుత్వ రంగాల ఏర్పాటు పరిశ్రమల రక్షణ, కొత్తగా నిర్మాణం వంటి ప్రయత్నాలు ఏమి చేయలేదంటే దీని అర్థం దేశాన్ని మొత్తం బడ వ్యాపారుల కోసం వారి చేతుల్లోకి పరిశ్రమలను నెట్టి వారికి మాత్రమే ఈ బడ్జెట్ లో రాయితీలు ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేది లేదన్నట్లు ప్రైవేట్ ఉత్పత్తులకు రాయి తీలు ఇచ్చారు , ప్రభుత్వరంగ పరిశ్రమల కు,సామాన్యులకు,వినియోగదారులకు ఎలాంటి ఉపయోగకరమైన ప్రతిపాదనలు, ధరల తగ్గింపు ఈ బడ్జెట్లో లేవన్నారు. 500పెద్ద ప్రైవేట్ కంపెనీల్లో కోటి ఉద్యోగాలు కల్పిస్తామని నిర్మల సీతారామన్ ప్రకటించడం దీనికి అద్దం పడుతుంద న్నారు. 30కోట్ల అసంఘటిత కార్మికులను,80కోట్ల సామాన్య ప్రజలను గాలికొదిలేసి 2047కల్ల వికసిత భారత్ అని ప్రకటించడమంటే ఇది ప్రైవేట్ శక్తులకు మాత్రమే అన్నట్లుందని పేర్కొన్నారు. 5ఏళ్లుగా ధర్నాలు చేసిన రైతులకు మద్దతు ధరలు ఎంతఇస్తారో చెప్పకుండా మాటలకే పరిమితం చేసి తప్పించుకున్నారని ఎద్దేవా చేశారు. ఇలా మొత్తం బడ్జెట్ సామాన్యుల వెతిరేక వ్యాపారుల అనుకూల బడ్జెట్ ఉంది ఇది తెలంగాణకు తీరని అన్యాయ చేసిన బడ్జెట్.

# భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా జనగామ ( చంపక్ హిల్స్ ) లోని ఆదితి వసతి గృహంలో అనాధ పిల్లల మధ్య బచ్చన్నపేట మండలం పడమటికేశవాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ ఆధ్వర్యంలో ఎంపీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్టింగ్ చేసి అన్నదానం మరియు పండ్లు పెన్సిల్ పంపిణీ చేయడం జరిగింది రమేష్ మాట్లాడుతూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టిరోజు వేడుకలను అమ్మ నాన్న లేని పిల్లల అనాధ పిల్లల మధ్య జరుపుకొని వారికి అన్నదానం పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే ఎంపీ చామల కిరణ్ కుమార్ ముమ్ముందు ఇలాంటి పుట్టీరోజు వేడుకలు మరెన్నో జరుపుకొని ఇంక పై స్తాయి పదవులను అనుభవించి ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు చేయలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల మాజీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి, బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్, యూత్ కాంగ్రెస్ బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శి అఖిల్ మాల,యువ నాయకులు మచ్చ సందీప్,కంటెమ్ కరుణాకార్, ముద్దసాని అనిల్,అభి వర్మ,సంజయ్ గౌడ్, భాస్కర్,ఉమ్మెంతల సంతోష్ రెడ్డి,కాసర్ల రాజు,కనకరాజు, దాచేపల్లి అఖిల్,అరవింద్,ఏకంత్,భధన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...